



# 15 రోజుల్లో కోదండరామ్‌కు మళ్లీ ఎమ్మెల్సీ..

## సీఎం రేవంత్ సంచలన ప్రకటన



హైదరాబాద్, (ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 25: ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీ చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ.కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు రేవంత్ రెడ్డి. అయినా.. మీకు ఎందుకంత శునకానందం అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన మాట్లాడుతూ 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నరసింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులేనన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి సైతం ఈ యూనివర్సిటీ విద్యార్థేనని పేర్కొన్నారు. తెలంగాణ నలుమూలల్లో ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే అని తెలిపారు. చదువుతోపాటు పోరాటాన్ని సైతం నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అభివర్ణించారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది ఈ యూనివర్సిటీనే అని వివరించారు.

మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు రేవంత్. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు.

సోమవారం సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీకి విచ్చే శారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన పలు నూతన భవనాలను ప్రారంభించారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరినీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ.కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

### ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి ఉగ్రరూపం

తెలంగాణకు ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యామ్నాయ పదమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అలాంటి ఉస్మానియా యూనివర్సిటీకి ఎంతో చరిత్ర ఉందన్నారు. దేశ రాజకీయాలను శాసించిన ఎంతో మంది నేతలు ఈ యూనివర్సిటీ నుంచి వచ్చిన విద్యార్థులేనని ఆయన గుర్తు చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, మాజీ సీఎం మర్రి చెన్నారెడ్డి తదితరులంతా ఈ యూనివర్సిటీ విద్యార్థులేనని ఆయన సోదాహరణగా వివరించారు. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

**డ్రగ్స్, గంజాయిపై ఆందోళన..**

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వేగంగా విస్తరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను డ్రగ్స్, గంజాయి పట్టి పీడిస్తున్నాయని ఆవేదన చెందారు. విద్యా సంస్థల్లో చైతన్యవంతమైన చర్చలు లేక పోవడం వల్లే డ్రగ్స్ సమస్య ఉత్పన్నమవుతుందని చెప్పారు. చిన్న కాలేజీల్లో సైతం విద్యార్థులు గంజాయికి అలవాటుపడుతున్నారని తెలిపారు. పేదలకు పంచేందుకు భూములు లేవు.. ఖజానా ఖాళీగా ఉందన్నారు.

**మళ్లీ ఓయూకి వస్తా..**

చదువు ఒక్కటే మిమ్మల్ని గుణవంతులు, ధనవంతులను చేసేదంటూ విద్యార్థులకు సీఎం రేవంత్ సూచించారు. మిమ్మల్ని ఇబ్బంది పెట్టేలా ఉన్న నిర్ణయాలను వ్యతిరేకించండి.. అందుకు నిరసన తెలపండంటూ విద్యార్థులకు క్లియర్ కట్‌గా సందేశాన్ని ఇచ్చారు. కానీ సమస్యలు పరిష్కరించేందుకు వచ్చిన వారిని మాత్రం అడ్డుకోకండంటూ విద్యార్థులకు ఆయన హితవు పలికారు. తాను మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి వస్తానని స్పష్టం చేశారు.

**ఒక్క పోలీస్ కూడా ఉండకూడదు..**

డిసెంబర్‌లో మళ్లీ ఆర్ట్స్ కాలేజీలోనే మీటింగ్‌కు హాజరవుతానన్నారు. తాను వచ్చే రోజు క్యాంపస్‌లో ఒక్క పోలీస్ కూడా ఉండొద్దన్నారు. విద్యార్థులను నిరసన చేసుకోనివ్వండంటూ పోలీసులకు సూచించారు. తానను అడ్డుకునే విద్యార్థులకు సమాధానం చెబుతానంటూ యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

అంతకుముందు.. ఓయూలో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. రూ. 90 కోట్లతో నిర్మించిన హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభించారు. అలాగే హాస్టల్ భవనాలు, డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ భవనాలను సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేశారు. ఓయూకి సీఎం రాక సందర్భంగా పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు సీఎం పర్యటన సందర్భంగా యూనివర్సిటీలోని విద్యార్థులు ఆందోళనకు దిగనున్నారంటూ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## నిర్మాణ రంగంలో దూసుకెళ్తున్న పటాన్‌చెరు

6




# హైటెక్ సిటీలో రేవ్ పార్టీ



- దాడి చేసిన ఈగల్, గచ్చిబౌలి పోలీసులు
- మాదకద్రవ్యాల కేసులో ఆరుగురు అరెస్ట్
- కొకైన్, ఎండీఎంఏ, ఎక్స్టసీ మాత్రలు స్వాధీనం

శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 25: హైటెక్ సిటీ ప్రాంతంలో నిర్వహిస్తున్న రేవ్ పార్టీపై పోలీసులు దాడులు చేశారు. రేవ్ పార్టీ నిర్వహిస్తున్న సర్వీస్ అపార్టుమెంటుపై ఈగల్ తెలంగాణ టీమ్, సైబరాబాద్ గచ్చిబౌలి పోలీసులు దాడి చేశారు. ఇందులో ఇద్దరు మాదకద్రవ్యాల సరఫరాదారులు, ఒక రవాణాదారుడు, ముగ్గురు వినియోగదారులను అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరుకు చెందిన ప్రధాన వ్యాపారి రాహుల్ అలియాస్ సోను పరారీలో ఉన్నాడు. సోమవారం గచ్చిబౌలిలోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి.వినీత్ వివరాలు వెల్లడించారు. కొండాపూర్ లోని రాజేశ్వరి నిలయం సర్వీస్ అపార్టుమెంటులో రేవ్ పార్టీ నిర్వహిస్తున్నారనే సమాచారంతో తెలంగాణ ఈగల్ టీం, గచ్చిబౌలి పోలీసులు దాడి చేశారు. రేవ్ పార్టీలో పాల్గొన్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 20 గ్రాముల కొకైన్, 20 గ్రాముల బరువున్న 8 ఎక్స్టసీ మాత్రలు, 3 గ్రాముల ఎండీఎంఏ మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ సరఫరాదారులైన ప్రగతి నగర్‌లో క్లౌడ్ కిచెన్ వ్యాపారం నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం మండలం, వెదిరేశ్వరం గ్రామానికి చెందిన తేజ (28), శేరిలింగంపల్లిలో పౌల్ట్రీ ఫాం వ్యాపారం చేస్తున్న తూర్పుగోదావరి జిల్లాలోని జొన్నాడకు చెందిన విక్రమ్, డ్రగ్స్ రవాణా చేస్తున్న బెంగళూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి చందన్ (20), డ్రగ్స్ వినియోగిస్తున్న నార్సింగికి చెందిన గృహిణి మన్నె నీలిమ (41), కొండాపూర్‌లో వైన్ షాప్ నిర్వహిస్తున్న పురుషోత్తం రెడ్డి (36), శేరిలింగంపల్లిలోని సైబర్ మిడోస్ లో ఉంటున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి భార్గవ్ (31)లను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజమండ్రికి చెందిన మణిదీప్ గోవాలో ఏర్పాటుచేసిన రేవ్ పార్టీలో పాల్గొని కొకైన్ సేవించారు. విక్రమ్ కొకైన్ సరఫరా చేస్తూ పట్టుబడి జైలుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. చర్మ సౌందర్యం పెంపొందించు కోవడానికి సెలబ్రిటీలు వాడే గ్లూటెన్ విటమిన్ మందుల బాక్సుల్లో కొకైన్‌ను దాచిపెట్టి డిటిడిసి కొరియర్ ద్వారా రాజమండ్రికి పంపేవాడని విచారణలో తేలింది. వీరికి పరీక్షలు జరపగా తేజ శరీరంలో 5 రకాల డ్రగ్స్ ఆనవాళ్ళు, నీలిమ శరీరంలో 3 రకాల డ్రగ్స్ ఆనవాళ్లు, మిగతా ముగ్గురికి ఒక డ్రగ్ ఆనవాళ్లు బయటపడినట్లు పోలీసులుతెలిపారు. విలేకరుల సమావేశంలో మాదాపూర్ ఏసిపి సిహెచ్ శ్రీధర్, గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ ఎండి హబీబుల్లా ఖాన్ ఉన్నారు

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:**

డ్రగ్స్ వాడకం వల్ల విద్యార్థులు, యువత భవిష్యత్తు చెడిపోతోందని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలని, అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్: 1908, వాట్సాప్ నంబర్: 87126 71111 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని పోలీసులు వెల్లడించారు. "డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం అందరం కలిసికట్టుగా పోరాడుదాం" అని తెలంగాణ ఈగల్, సైబరాబాద్ పోలీసులు పిలుపునిచ్చారు.

## కూకట్‌పల్లి కుమ్మరి బస్తీలో ఘనంగా వినాయక ఆగమన్, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, బండి రమేష్



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 : వినాయక చవితి వేడుకల ప్రారంభోత్సవం కూకట్పల్లి గ్రామంలోని కుమ్మరి బస్తీలో భక్తిశ్రద్ధలతో జరిగింది. గజానంద్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని ఆగమన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. వినాయక విగ్రహాన్ని భక్తులు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గణపతి బప్పా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. పర్యావరణ హితంగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం సమాజానికి మంచిదే అని పేర్కొన్నారు. అనంతరం అన్నసంతర్పణ నిర్వహించి భక్తులకు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో గజానంద్ యూత్ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వైభవంగా హేమ దుర్గ అమ్మవారి 25వ వార్షిక ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్ దంపతులు





కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 : ఆల్విన్ కాలనీ చౌరస్తా సమీపంలోని శ్రీ హేమ దుర్గ అమ్మవారి దేవస్థానం 25వ వార్షిక ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయాన్ని పూలమాలలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాం అని అన్నారు. భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

## వనపర్తి జేఎన్టీయూలో ఎంఎస్ఎంఇ అవగాహన సదస్సు

■ ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్టీయూ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి



కూకట పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (అలీప్) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ బ్యాంకు నిధులతో భారత ప్రభుత్వం చేపట్టిన రైజింగ్ అండ్ ఆక్సలరేటింగ్ ఎంఎస్ఎంఇ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా వనపర్తి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జేఎన్టీయూ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు ఉద్యోగాలు పొందడమే కాకుండా, స్వయం ఉపాధి సృష్టించే స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఛాన్సలర్ అన్నారు. డైరెక్టర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ విభాగం ప్రొఫెసర్ ఆర్. శ్రీదేవి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని అనుబంధ కళాశాలల్లో ఈ కార్యక్రమాలు జేఎన్టీయూ హైదరాబాదు ప్రోత్సాహంతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 15 మంది ఔత్సాహిక విద్యార్థులు తమ అంకుర, నూతన ఆలోచనలను ప్రదర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 500 అంకుర సంస్థలను ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అలీప్ అధ్యక్షురాలు, సీఈఓ కన్నెగంటి రమాదేవి, చీఫ్ ఇన్నోవేషన్ అధికారి డాక్టర్ జహురుల్లా, వైస్ ప్రిన్సిపాల్ డా. బి.వి. రామ్ నరేష్ యాదవ్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సి.హెచ్. ఆశాజ్యోతి, ఇంక్యుబేషన్ మేనేజర్ ఎ. నవీన్ కృష్ణ, స్టార్టప్ ఫౌండర్ సాజీద్, సమన్వయకర్త వంశీ, ప్లేస్మెంట్ ఇన్‌చార్జ్ కావ్య పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ రెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు అందించిన సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

■ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో కలసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు



కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 : వినాయక చవితి వేడుకలు పర్యావరణ హితంగా జరగాలని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సూచన మేరకు కాలనీల వాసులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సంఘ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్‌రెడ్డి, కార్యదర్శి రాంచందర్‌రావు, కమిటీ సభ్యులు, యువక సంఘ ప్రతినిధులు కలిసి కాలనీవాసులకు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురేందర్‌రెడ్డి మాట్లాడుతూ...కాలనీలో జరిగే ప్రతి కార్యక్రమంలో సభ్యులు, వాసులు ముందుండి సహకరించడంతో విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామన్నారు. ఈ బలమే మాకు దిక్సూచి అని, భవిష్యత్తులో ఇంకా అనేక సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. కాలనీలోని అనేక ప్రాంతాలలో చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్ల వల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. సహకరించిన ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు, కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరగబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల్లో అందరూ కలసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని మహిళలు, కాలనీవాసులకు నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.ప్రసాద్, ఎస్.శ్రీధర్‌రావు, సూర్యనారాయణ, సుధాకర్, తాండవకృష్ణ, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ఘనంగా శ్రీ దుర్గామాత ఉత్సవాలు

■ సర్వీ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

■ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 25: చందానగర్ డివిజన్ పరిధిలోని కేవీఆర్ ఎంక్లేవ్ కాలనీలో సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఈ పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో సర్వీ సమాజ్ ట్రస్ట్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు మనోజ్ చౌదరి, ప్రతినిధులు మంగిలాల్ పరిహరియా చౌదరి, వినోద్ చౌదరి, దేవరంజీ, బిక్రమ్ జీ, కంగర్ సోయాల్ చౌదరి, హనుమాన్ సోయాల్ చౌదరి, మంగిలాల్ సొన్పర చౌదరి, వినోద్ గెహ్లాట్ చౌదరి, వినయ్ చౌదరి, కెహ్వారామ్ చౌదరి, సభ్యులు, భక్తులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, రామరాజు, తదితరులు ఉన్నారు.

# కొమ్ము రాములు ఆస్పత్రి ఖర్చులకు బిలకంటి శేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 (నవభూమి ప్రతినిధి):** బీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి మరో సారి గొప్ప మనస్సు చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న యాచారం మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కొమ్ము రాములు ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ ప్రజల కోసం పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. కొమ్ము రాములు ఆస్పత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని చౌదర్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు కొమ్ము సురేష్, ఎన్ఎస్యూఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కమ్మలపల్లి ప్రభాస్, చౌదర్ పల్లి గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అమీర్పేట బుగ్గ రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొమ్ము ప్రదీప్, కొమ్ము అరుణ్, సయ్యద్ రఫి ఖాన్, అరుంధతి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం మహదేవపురంలో వైఎస్ఆర్ విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు

### కాటసాని రామిరెడ్డిని ఆహ్వానించిన వైఎస్ఆర్ అభిమానులు, నాయకులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 :** మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా గాజులరామారం మహదేవపురంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గౌరవనీయులు కాటసాని రామిరెడ్డి ఆహ్వానిస్తూ పలువురు వైఎస్ఆర్ అభిమానులు, నాయకులు ఆయనను కలిశారు. వైఎస్ఆర్ సేవలు, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషి గురించి గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నిర్వాహకులు మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు, వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాల ఫలితంగానే రాష్ట్రంలో సంక్షేమ యుగం ప్రారంభమైందని, ఆయన ఆలోచనలను గుర్తు చేస్తూ యువతకు స్ఫూర్తి నింపేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో వెంకటస్వామి రెడ్డి, మల్లు సురేంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, జగదీష్ రెడ్డి, గోపాల్, రామభూపాల రెడ్డి, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన పాపను తల్లిదండ్రులు అప్పగించిన జగద్గిరిగుట్ట పోలీసులు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:**(నవభూమి ప్రతినిధి) జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి,తులసి నగర్ లో ఉదయం మిస్ అయిన యశస్వి మూడో తరగతి తల్లి తండ్రులకు అప్పంగించిన పోలీసులు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన పాప తల్లిదండ్రులు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజిద్దాం

- బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి
- ఇబ్రహీంపట్నంలో 1500 మట్టి గణపతి విగ్రహాల పంపిణీ







**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25 (నవభూమి ప్రతినిధి):** పర్యావరణ పరిరక్షణకు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజిద్దామని బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యత కాపాడాలనే ఒక మంచి ఆలోచనతో రసాయనాల ద్వారా తయారుచేసే విగ్రహాలను కాకుండా నియోజకవర్గ కేంద్రంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సమస్త జీవరాశికి ఎటువంటి నష్టం కలగకూడదనే మంచి ఆలోచనతో సుమారు 1500 మట్టి వినాయక విగ్రహాలను ఆయన ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి లతో కలిసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సాయినాథ్, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు బూడిద నరసింహారెడ్డి , సామల శ్రీనివాసరెడ్డి చిలుకల యాదగిరి, మడుపు గోపాల్, ,గౌరిగె రమేష్, మంగ ఐలేష్ , బూడిద రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.8312 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

- వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 25:** పెండింగ్ లో ఉన్న రూ.8312 కోట్ల పైగా ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేసింది. ఏబీవీపీ కూకట్ పల్లి జిల్లాలోని చందానగర్ నగర శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విద్యార్థుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ చందానగర్ నగర కార్యదర్శి తరుణ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 10 సంవత్సరాల పాటు పాలించిన ఫామ్‌హౌస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పి వాస్తవంలో ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తూ, ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తూ ప్రజల సేవను విస్మరించిందని ఆరోపించారు. ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు కేవలం 7 శాతం మాత్రమే నిధులు కేటాయించడం ద్వారా విద్యా వ్యవస్థను అవహేళన చేశారని అన్నారు. ఇప్పటికే విడుదల కావలసిన రూ.8312 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇప్పటికీ ఇవ్వకపోవడంతో చిన్న చిన్న విద్యాసంస్థల నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్యా వ్యవస్థ దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. 1200 మంది విద్యార్థుల బలిదానం వృథా కాకుండా ఉండాలంటే ఇకనైనా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని




డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తే ఎబివిపి ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే గతంలో ఫామ్‌హౌస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికీ తప్పదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హెచ్చరిస్తుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నగర సంయుక్త కార్యదర్శి సిద్ధు, ఉపాధ్యక్షుడు సంతోష్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులనే పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం

- మట్టి వినాయకులను పంపిణీ చేసిన కమిషనర్ వెంకట్ రెడ్డి
- కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి

**దమ్మాయిగూడ,ఆగస్టు25,(నవభూమి న్యూస్):** వినాయక చవితి పండుగ సందర్భంగా జీనియ హాస్పిటల్ సౌజన్యంతో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది కి 250 మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి గురించి వివరిస్తూ వినాయకుడు అంటే గణేశుడు లేదా గణపతి అని అర్థం,ఆయనను హిందూ మతంలో అత్యంత ప్రజాదరణ పొందిన గణనాథుడు దేవతలలో ఒకరు. ఆయన పార్వతీ పరమేశ్వరుల కుమారుడు, వినాయక చవితి పండుగ



ఆయన పుట్టినరోజున జరుపుకుంటారు. ఆయనకు విఘ్నేశ్వరుడు, లంబోదరుడు వంటి అనేక ఇతర పేర్లు పిల్వబడుతాడని అందుకే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో గణనాథుడికి పూజచేసి పర్యావరణాన్ని కాపాడాలని కొనియాడుతూ కోరడం జరిగింది.

## జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డికి ఘనంగా నివాళులర్పించిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, నవభూమి-** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పి.ఏ. జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్ర రెడ్డి ఇటీవల చనిపోయిన విషయం తెలిసి వారి గ్రామం తిర్మలాపూర్ నాగర్ కర్నూల్ జిల్లా వెళ్లి వెల్దండ రాంచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జైపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకం గా పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , చైర్మన్ ఫయామ్ , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి , పీసీసీ మాజీ యూత్ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ , రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు , బరంపేట కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని రామచంద్రారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం ఇందిరా పార్క్‌లో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం హామీ ఇవ్వకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షకు రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ నాయకులు భారీగా హాజరయ్యారు. తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు కొడపాక కుమారస్వామి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు జీ.బ్రహ్మేంద్రరావు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పృథ్వి గౌడ్, రామ్మూర్తి గౌడ్, నందగోపాల్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## యూరియా సరఫరా పెంచి కొరత నివారించాలి

**చింతకాని, నవభూమి ఆగస్టు 25 –** కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభ మవడంతో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా సరఫరా పెంచాలన్నారు.

## కబ్జాకు గురైన ఆలయ భూమి రక్షించాలంటూ కాలనీ వాసుల ధర్నా






**నాగారం, ఆగస్టు 25,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధిలోని ఆలయ భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కాలనీ వాసుల సమక్షంలో సోమవారం మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. నాగారం మున్సిపాలిటీ 14వ వార్డు రామకృష్ణ నగర్ కాలనీలోని బీరప్ప గుడి స్థలం కబ్జా కావడంతో ఈ వ్యవహారం ఉద్రిక్తతకు దారి తీసింది. సర్వే నంబర్లు 64, 66, 74, 75, 76, 77లోని 529 గజాల గుడి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించారని ఆందోళనకారులు ఆరోపించారు. గతంలోనే పంచాయతీ, మున్సిపాలిటీ హద్దుల్లో ఫ్రీ కాస్ట్ వాల్ ఏర్పాటు చేసి కబ్జాయత్నం చేస్తే ఆక్రమణలను అధికారులు కూల్చివేశారని, ఇప్పుడు మళ్లీ ఆలయ భూమి పై కబ్జాదారుల కన్ను పడిందని, ఫ్రీ కాస్ట్ వాల్ తో గదిని ఏర్పాటు చేశారని ఇంత జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గుడి స్థలంతో పాటు రోడ్లు, పార్కు స్థలాలు కూడా ఆక్రమణకు గురవుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాలపై ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని, పార్కు కబ్జాలపై 'మేము ఏమీ చేయలేం' అని మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా సమాధానమివ్వడంతో కబ్జాదారులతో అధికారులు కుమ్మక్కయ్యారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆందోళనకారులు 'కమిషనర్ డౌన్ డౌన్' నినాదాలు చేస్తూ, వెంటనే గుడి స్థలానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బీజేపీ యువజన నాయకుడు కొకుట్ల రాహుల్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్, యాదగిరి, సంతోష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా బీజేపీ పార్టీ నాయకుల నిరసన

- భూ బాధితులకు న్యాయం చేయాలని నిరసన ర్యాలీ
- రైతులకు తగిన పరిహారం అందించి న్యాయం చేయాలి
- తహసిల్దార్ దేవదాసు వినతిపత్రం







**హైదరాబాద్ – నవభూమి ప్రతినిధి-** రైతులకు అండగా బీజేపీ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.జిన్నారం జంగంపేట భూ బాధితులకు న్యాయం చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరి అంజిరెడ్డి స్థానిక రైతులు, నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి. గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ... జిన్నారం సర్వేనెంబర్ 1, జంగంపేట 376 అసైన్డ్ భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఏ పేరిట స్వాధీనం చేసుకుంది. ఎకరానికి 600 గజాల చొప్పున రైతులకు పట్టాలను అందజేసింది. నాలుగు సంవత్సరాలు గడుస్తున్న పొజిషన్ చూపకుండా పట్టాలు అందజేసి రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆ భూముల పై ఆధారపడి బ్రతుకుతున్న రైతుల నోట్లో మట్టి కొట్టింది అన్నారు. అంతేకాకుండా మోసపూరిత హామీలతో రైతులను నట్టేట ముంచిన బిఆర్ఎస్ నాయకులే రైతుల పట్ల పోరాటం చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమైన కోల్పోయిన రైతులకు తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని తహసిల్దార్ దేవదాసుకి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, నాయకులు నర్సింగ్ రావు, దేశ్ పాండే, రాజిరెడ్డి, సుధాకర్, వీరేష్, యాదయ్య, ప్రవీణ్, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి



**కొత్తగూడెం ఆగస్టు 25 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు.జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.

# మట్టి వినాయకులు పంపిణీ చేసిన మాధవరం రోజా దేవి రంగారావు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25:** శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్‌లో బాగ్ అమీర్ వార్డు కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలు పర్యావరణహితంగా గణేశ నవరాత్రులను జరుపుకోవాలని, రసాయన పదార్థాల విగ్రహాల బదులు మట్టి వినాయకులను ఉపయోగించాలని సూచించారు. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా జలవనరులను కాలుష్యం నుంచి కాపాడవచ్చు అన్నారు. ఇది పర్యావరణ పరిరక్షణలో భాగమవుతుందని రోజాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, కుమార్, తీగల కృష్ణారావు, ఎంజాల యాదగిరి, మురళీమోహన్, జగదీష్ గౌడ్, రవీందర్ రావు, సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడాలి క్యాడర్‌కు దిశా నిర్దేశం చేసిన బిఆర్ఎస్ అధినేత కేటీఆర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. సోమవారం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో కేటీఆర్ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి లు కలిసి మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను వివరించారు. పార్టీ క్యాడర్ ఎవరు కూడా అధైర్య పడవద్దని మనకు మంచి రోజులు వస్తున్నాయనే సంకేతాలను పార్టీ శ్రేణులు అందజేయాలని ఆయన ఈ సందర్భంగా నేతలకు సూచించారు.

# బిసి రోడ్లు వేయాలి: కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్- ఆగష్టు 25:**(నవభూమి ప్రతినిధి) నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ లో సుభాష్ చంద్రబోస్ నగర్ మహదేవపురం ఫేస్ 3 సీసీ రోడ్డు సమస్యలపై ప్రజావాణి లోవినతి పత్రం అందచేసిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు






# జర్నలిజం విలువలను కాపాడుదాం,సమస్యలపై పోరాడుదాం

## ■ టీడబ్ల్యూజేఎఫ్ బలోపేతం చేయాలి
## ■ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 25 :** సమాజంలో పడిపోతున్న జర్నలిజం విలువలను కాపాడుకుంటూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సంఘంలోని బాధ్యులంతా సమిష్టిగా ఎప్పటికప్పుడు జర్నలిస్టులకు అండగా ఉండాలని, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ నిర్మల్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నా రని, ఈ వైఖరిని ఐక్యంగా తిప్పికొట్టాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించక పోగా జర్నలిస్టులను దూషించడం, అవమానించడంలో కేసీఆర్ ను మించిపోతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా వైఖరిని మార్చుకోవాని, జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పించుకోవడం సరైంది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలని మామిడి సోమయ్య కోరారు.రాష్ట్రంలో చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, గడ్డం సత్యగౌడ్, ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శి ఇప్ప సురేష్, కోశాధికారి సబ్బని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ నిర్మల్ జిల్లా కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నిర్మల్ జిల్లా తృతీయ మహాసభలో జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా జగన్నాథం శ్రీనివాస్ చారి (ప్రజాదర్బార్), ఉపాధ్యక్షులుగా జాదవ్ పవన్(ఐ న్యూస్), పాతర్ల రాజు ముదిరాజ్(నేటి వార్త) కరిపే మల్లేష్ (సీనియర్ జర్నలిస్టు) కార్యదర్శి శేషగిరి రాజు(సూర్య), సంయుక్త కార్యదర్శులు ఎన్. మల్లేష్(ముద్ర), రాజేశ్వర్ గౌడ్(సూర్య), కోశాధికారిగా ఎ.శంకర్,కార్యవర్గ సభ్యులుగా బత్తుల నారాయణ, సాయినాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మురళీ గౌడ్, దుర్గాప్రసాద్, ఎ.శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

# బొల్లారం పోలీస్ ఆధ్వర్యంలో శాంతి సమావేశం





**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** కుల మతాలకు అతీతంగా నిర్వహించుకునే గణపతి నవరాత్రులను శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకునేలా ఏర్పాటు చేసుకోవాలని బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం. రవీందర్ రెడ్డి సూచించారు.సోమవారం కెబిఆర్ కాలనీలోని సాయి బాబా దేవాలయంలో స్థానికులతో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సౌకర్యాలు కలిపిస్తుందని, నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడి ఆ సదుపాయాన్ని సక్రమంగా ఉపయోగించుకోవాలని చెప్పారు.స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శబ్ద కాలుష్యం లేకుండా వినాయక నవరాత్రులు నిర్వహించుకోవాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు మండపాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా కమిటీ సభ్యులు స్వీయ నియంత్రణ చేయాలని అన్నారు. ముందుగా బొల్లారం మున్సిపల్ రెవిన్యూ అధికారి నరసింహులు మాట్లాడుతూ నిమజ్జనానికి మున్సిపల్ శాఖ తరుపున ఆయా ప్రాంతంలో అన్ని ఏర్పాట్లు చేసామని, ఎలాంటి అసౌకర్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బొల్లారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్లు దశరథ్,కిష్టా రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, స్థానిక నాయకులు శేషా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ పరిధిలోని ఆయా వినాయక కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితంగా గణేష్ చతుర్థి జరుపుకుందాం

## ■ సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంక





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25:** పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్.ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమీషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సీఐఈ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 25 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బాలాపూర్ గణేష్ నవరాత్రి వేడుకలకు ఆహ్వానించిన గణేష్ ఉత్సవ సమితి. కార్యక్రమంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోండా డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25:** మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో మంజూరు అయిన నిధులు 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన సిమెంట్ రహదారుల పనుల ప్రారంభోత్సవంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మొండ డివిజన్ కార్పొరేటర్ కొంతమంది దీపికలు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల కోసం చొరవ చూపి నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ కొంతం. దీపిక మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగంలో దూసుకెళ్తున్న పటాన్‌చెరు

- రియల్ ఎస్టేట్ వ్యాపారానికి స్వర్గధామం పటాన్ చెరు
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గం రియల్ ఎస్టేట్ రంగానికి స్వర్గ ధామంగా మారిందని.. పేద, మధ్యతరగతి నుండి సంపన్న వర్గాల ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో జేసీ కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో 4.7 ఎకరాల్లో నూతనంగా చేపట్టనున్న లావెండర్ స్కై హై రైజ్ అపార్ట్మెంట్స్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాలుష్యానికి చిరునామాగా ఉండే పటాన్చెరు నేడు రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, సౌకర్యవంతంగా జీవించేలా నియోజకవర్గంలో పరిస్థితులు కల్పించామని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు. నియోజకవర్గంలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ప్రాజెక్టులు రావడం సంతోషకర మన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపిటిసి నీనా చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, సంస్థ ఎండి గోపీచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## వెలిమల తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్, భవానీ మాత దేవాలయం వార్షికోత్సవం

- దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు
- పఠాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని.. ప్రతి ఒకరు దైవ చింతన పెంపొందించుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం, భవానీ మాత దేవాలయం వార్షికోత్సవం, బోనాల పండుగల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. దేవాలయము అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్లు లచ్చి రామ్, రవీందర్ రెడ్డి, బాబ్జి, కొమరయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి -** హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక పరమార్థం దాగి ఉందని, వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణసహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. వినాయక చవితిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రసాయనలతో కూడిన ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేయడం మూలంగా జంతుజాలం చనిపోవడంతో పాటు, నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజలందరికీ ఉచితంగా మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతుల రుణ మాఫీ ట్రాక్టర్ల : యాత్రలో పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి

## రుణమాఫీపై కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**మేడ్చల్ – ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ రైతు సహకార సంఘం పరిధిలో 1189 మంది రైతుల రుణమాఫీ చేయకుండా వారికి మొండి చేయి చూపి ప్రశ్నించిన ప్రతిసారి కల్లబొల్లి మాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం ఘట్కేసర్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తమ ప్రాంత రైతుల ఆవేదనను వారికి జరిగిన అన్యాయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చేందుకు నిర్వహిస్తున్న ట్రాక్టర్ల ర్యాలీని కలెక్టరేట్ గేటు వద్ద అడ్డుకున్న పోలీసులు,ఈ విషయంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి గేటు వద్దనే బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత ప్రజా ప్రజా వాణి నిర్వహిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తాని కలిసి వినతిపత్రం అందజేసి ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ అమలు పరచి రైతులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుని కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్-ఆగష్టు25 (నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులుమంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ని కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో సోమవారం కలిసి పలు అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి నిధుల నుండి 25కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయంపై మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు గుర్తు చేశారు. త్వరతగతిన నిధులను మంజూరు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కొరకై వెంటనే నిధులను మంజూరు చేసేందుకు అధికారులకు సూచిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు తెలిపారు.



# బాసర క్షేత్రం సమీపంలో వైభవంగా జరిగిన ఆధ్యాత్మిక, ధార్మిక,సాంస్కృతిక కార్యక్రమాలు





**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రం సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం ( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక అధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన, కలశస్థాపన , పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది. .సాంస్కృతిక కార్యక్రమములో భాగంగా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు గణించిన హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ భానోజి నృత్యాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ,నాట్య గురువుల శ్రీమతి గంగాభవాని శిష్యులు తన్మయి , ఆద్య, జ్ఞాన్వి,హన్సిక, లక్షిత ,లక్ష్మీకాంత్, శ్రావణి, మధు శ్రీ ,ప్రవలిక, హస్విత, రేణు శ్రీ ,వైష్ణవి, వర్షిత, శ్రీజ ,తేజస్విని, వర్షిని ,పావని, సంహిత, స్వనంది ,హరిణి, హన్విక, నందిత ,గౌరీ నందన, కే తేజస్విని ,సంహిత, తదితరులు చక్కని నృత్యాభినయంతో కళా ప్రియులను కట్టి



విశేషంగా కట్టుకున్నారు . పదాలకు అనుగుణంగా అడుగులు వేస్తూ భావాలకు అద్దం పట్టేలా అభినయిస్తూ ప్రదర్శించిన నృత్యాంశములు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి నెల మూడవ ఆదివారము మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు తమ పిల్లల చేత నృత్య ప్రదర్శన చేయించదలచిన వారు 9948332032 సంప్రదించి తమ సంస్థ పేరు నమోదు చేసుకోవాలి వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల అంబికానాథ శర్మ తెలిపారు. దీపాలి నరేంద్ర గందేవార్, సుహాసిని సందీప్ గందేవార్, పోలిశెట్టి శ్రీనివాస్ పద్మావతి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం

## ■ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 25 :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ– "ఆరోగ్యవంతమైన సమాజం క్రీడల ద్వారానే సాధ్యమవుతుంది. ఆరోగ్యం క్రీడాకారుల విజయానికి మూలం. కాబట్టి కోచ్‌లు క్రీడాకారులకు క్రమబద్ధంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి" అని అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తొమ్మిది రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా విద్యాసంస్థలు, జిల్లా కేంద్రాలలో క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ. సోనీ బాలాదేవి మాట్లాడుతూ, యశోద హాస్పిటల్ మరియు ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఈ క్యాంప్ నిర్వహించామని పేర్కొన్నారు.

విశేష స్పందన– 24 రకాల ఆరోగ్య పరీక్షలతో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంప్ లో మొత్తం780మంది పాల్గొన్నారు. స్పోర్ట్స్ అథారిటీ కోచులు, సిబ్బంది, ట్రైనీలు, వారి కుటుంబ సభ్యులు ఉచితంగా ఈ పరీక్షలు చేయించుకున్నారు. అధునాతన పరికరాలతో ఉచిత పరీక్షలు జరపడం పట్ల అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ అథారిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ సమన్వయం చేశారు. డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, సుజాత, అనిత, ఇంజనీర్ అశోక్ కుమార్, పి.ఆర్.ఓ కాలేరు సురేష్, యశోద హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జీవన్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**హైదరాబాద్ – నవభూమి ప్రతినిధి–** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సాయిబాబా నగర్ కాలనీలో, కొల్లూరులో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న యుజిడి, సీసీ రోడ్లు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వెలిమల పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి, నాగరాజు, రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీ పాల్ రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ నరసింహ, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో అందరి భాగస్వాములు కావాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్





**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 25:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు భూగర్భ పంపును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేవాలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా భూగర్భ పంపును ఏర్పాటు చేయడం చాలాసంతోషంగా ఉందని, అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారమునువారుప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బాబు గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్, సభ్యులు రవీంద్ర చారి, జయశ్రీ, వెంకటేష్ గౌడ్, కిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాగౌడ్, పాపిరెడ్డి, అజమ్, మద్ది శీను, త్రివేణి, నాగరాజు, ప్రభాకర్, హనుమంత్, నేతి శంకర్ గుప్తా, పార్ది ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగురి ప్రవీణ్ గుప్తా, రమేష్ గుప్తా, సతీష్ బాబు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపేసింది

### బండరాయితో ముఖం, తలపై కొట్టి హత్య చేసిన భార్య, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్లో దారుణం పరారీలో నిందితులు, అందరిదీ బిహార్

**చేవెళ్ల – ఆగస్టు 25:(నవభూమిప్రతినిధి)** ఓ భార్య తన ప్రియుడితో కలిసి భర్తను చంపి పరారైంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్లో జరిగింది. అజీజ్‌నగర్ చెందిన సామ రాజిరెడ్డి రెండు నెలల కింద.. డెయిరీ ఫామ్ ప్రారంభించాడు. అందులో పన్ని చేసేందుకు ఓ జంట కావాలని బిహార్కు చెందిన ఏజెంట్ పవన్‌ను సంప్రదించాడు.అతని ద్వారా నెల కింద రాజేశ్ కుమార్, పూనందేవి దంపతులను పనికికుదుర్చుకున్నాడు. గత గురువారం రాజిరెడ్డి డెయిరీ ఫామ్కు వెళ్లగా రాజేశ్ కుమార్ దంపతులతో పాటు మరోవ్యక్తి కనిపించాడు. అతను తమ బంధువని వాళ్లు చెప్పడంతో ఆయన సరేనని ఊరుకున్నాడు. మళ్లీ శుక్రవారం ఫామ్కు వెళ్లిన రాజిరెడ్డికి రాజేశ్ కనిపించలేదు. ఎక్కడికి వెళ్లాడని పూనందేవిని అడగ్గా.. 'మద్యం తాగి వచ్చి, నాతో గొడవ పడి ఎక్కడికో వెళ్లాడు' అని చెప్పింది. అదేరోజు సాయంత్రం ఫామ్ వద్దకువెళ్లిన రాజిరెడ్డికి పని వాళ్లెవరూ కనిపించలేదు. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో శనివారం ఏజెంట్ పవన్కు ఫోన్ చేసి విషయం చెప్పాడు. కొద్ది సేపటి తర్వాత అతడు తిరిగి ఫోన్ చేసి.. "పూనందేవి, మహేశ్ అలియాస్ గుడ్డూ కలిసి రాజేశ్ను చంపి, బావి వద్ద పడేశారు" అని చెప్పాడు. రాజిరెడ్డి వెళ్లి చూడగా రాజేశ్ కుమార్ శవం కనిపించింది. పోలీసులకు సమాచారమివ్వగా ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. రాయితో ముఖం, తలపై కొట్టి చంపినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# కొత్త యుగంలో విజయం నైపుణ్యాలతోనే సాధ్యం

- ఫ్లూరల్ టెక్నాలజీస్ సీఈవో, కళాశాల పూర్వ విద్యార్థి సునీల్ సవరం
- జైఎన్టీయూహెచ్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 :** కొత్త యుగంలో విజయం నైపుణ్యాలతోనే సాధ్యమవుతుందని ప్లూరల్ టెక్నాలజీస్ సీఈవో, కళాశాల పూర్వ విద్యార్థి సునీల్ సవరం అన్నారు. కొత్త యుగ ప్రపంచంలో విజయానికి అవసరమైన నైపుణ్యాలు, కెరీర్ అవకాశాలపై సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 2005 మెకానికల్ ఇంజినీరింగ్ బ్యాచ్కు చెందిన ఆయన, ఐఐఎం కోజికోడ్ నుంచి ఎంబీఏ పూర్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ...కొత్త యుగంలో విజయం సాధించడానికి సృజనాత్మకంగా ఉండటం, అన్ని ఇన్‌పుట్‌లకు శ్రద్ధగా ఉండటం, మరియు అన్ని కొత్త సాధనాలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ లక్షణాలు ఒక విద్యార్థిని భవిష్యత్తులో అభివృద్ధి చెందడానికి ఎలా సహాయపడతాయో ఆయన విశ్లేషించారు. కాగా ఈ కార్యక్రమాలను



జేఎన్టీయూహెచ్ పూర్వ విద్యార్థుల వ్యవహారాల డైరెక్టరేట్ (డీఏఏ), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యూసీఈఎస్‌టీహెచ్), మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా 'నైపుణ్యాలు, కెరీర్లు కొత్త యుగ ప్రపంచంలో గెలవడానికి సిద్ధమవడం' అనే అంశంపై ప్రత్యేక ప్రసంగాన్ని ఏర్పాటు చేశాయి. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది యూజీ విద్యార్థులు హాజరయ్యారు. డీఏఏ డైరెక్టర్ డాక్టర్ పి. భ్రమర ఆధ్వర్యంలో ఈ ప్రసంగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ భ్రమర కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రసంగం విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు.

# హరిత ప్లాజాలోని మంజీర హాల్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ మీట్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 25 :** వివిధ సెక్రెటరియేట్ డిపార్ట్‌మెంట్ల కార్యదర్శులతో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ హరిత ప్లాజాలోని మంజీర హాల్‌లో సమావేశమై రాష్ట్రంలోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది సమాచారాన్ని సెప్టెంబర్ 15 వరకు బీసీ కమిషన్‌కు సమర్పించాలని కోరడమైనది. ముందుగా బీసీ కమిషన్ మెంబర్ సెక్రెటరీ శ్రీమతి బాల మాయ దేవి స్వాగతం పలికి, సమావేశ ఉద్దేశం గురించి చెప్పడం జరిగింది. బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఒక చట్టబద్ధమైన సంస్థ అని, బీసీల రిజర్వేషన్ అమలు విధానంపై పర్యవేక్షించడానికి ఏవైనా లోటుపాట్లపై ఫిర్యాదులు వస్తే విచారించి, పరిష్కరించడానికి నియమించబడిరదని తెలపడం జరిగింది. బీసీ కమిషన్ సేకరించిన వివరాల ఆధారంగా బీసీల సామాజిక, విద్య, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వానికి సూచనలు చేయడానికి ఉద్దేశించబడిరదని తెలిపారు. బీసీ కమిషన్ 2024వ సంవత్సరం నవంబర్, డిసెంబర్‌లలో 10 ఉమ్మడి జిల్లాలలో పర్యటించినప్పుడు చిన్న చిన్న కులాల వారి నుండి తమకు ఎటువంటి అవకాశాలు లభించడం లేదని కమిషన్‌కు నివేదించడం జరిగింది. బీసీ కులాల్లోని కొన్ని పెద్ద కులాల వారే లాభాలు పొందుతున్నారని, బీసీ రిజర్వేషన్లు, బీసీల జాబితాను తిరిగి పునర్వర్గీకరణ చేయాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో కొన్ని బీసీ కులాలకు సంబంధించిన అంశాలు సుప్రీంకోర్టు విచారణలో ఉన్నాయి. వాటిపై బీసీ కమిషన్ విచారించి, తన అభిప్రాయాన్ని నివేదించాలని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగింది. బీసీ కమిషన్‌కు అప్పగించిన బాధ్యతలను పరిపూర్తి చేయడానికి, సమర్థవంతంగా నిర్వర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో బీసీ కులాల వారు కులాల వారీగా ఎంతమంది ఉన్నారో సమాచారం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులకు 6 నెలల క్రితం ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇప్పటివరకు ఈ దిశలో ముందడుగు అనుకున్న రీతిలో లేనందున ఈరోజు కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఛైర్మన్ నిరంజన్ తెలిపారు. పూర్తి సమాచారాన్ని సెప్టెంబర్ 15వ తేది వరకు అందజేయాలని, ప్రతి సంవత్సరం 31 మార్చి నాటికి ఆయా శాఖల వారిగా బీసీ కమిషన్‌కు సమాచారం తెలపాలని కోరడమైనది. ఈరోజు సమావేశానికి గైర్హాజరైన వివిధ శాఖల కార్యదర్శులను కమిషన్ తప్పు పట్టింది. ఈ సమావేశంలో కమిషన్ మెంబర్ సెక్రెటరీ బాల మాయ దేవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి పాల్గొన్నారు. ఈ సమావేశంలో హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్త, ఐ.పి.ఎస్., రవాణ, రోడ్లు %డ% భవనాలు శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఐ.ఎ.ఎస్., దేవాదాయ సంస్థలు, పరిశ్రమలు వాణిజ్య శాఖల ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్, ఐ.ఎ.ఎస్., ప్రణాళిక సామాజిక సంక్షేమం శాఖల కార్యదర్శి డా? జ్యోతి బుద్ధ ప్రకాష్, ఐ.ఎ.ఎస్., అగ్రికల్చరల్ %డ% కో–ఆపరేషన్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల కార్యదర్శి ఎం. రఘునందన్ రావు, ఐ.ఎ.ఎస్., వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి ఇ. శ్రీధర్, ఐ.ఎ.ఎస్., మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి అనిత రామచంద్రన్, ఐ.ఎ.ఎస్., తదితరులు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈ సమాచార సేకరణలో అన్ని విధాల సహకరిస్తామని పలు సూచనలు చేశారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ – ఆగస్టు 25:(నవభూమి ప్రతినిధి)–** సుభాష్ నగర్ డివిజన్ లోని ఆయి మాత దేవాలయంలో నిర్వహించిన అమ్మవారి 610వ అవతరణ దినోత్సవం దేవాలయ 22వ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆయి మాత కృపాకటాక్షలు ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీ నారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు మంగీలాల్ జీ, ఉపాధ్యక్షులు అర్జున్ లాల్, సెక్రెటరీ ప్రేమ్ పవార్, ట్రెజరర్ భావర్ లాల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసిన బ్యాంక్ కాలనీ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం



**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)–** జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలని వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఆర్.క్రిష్ణ కుమార్ గౌడ్, నూతన సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూ. బ్యాంక్ కాలనీ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జి.సుధాకర్ గౌడ్, వారి కార్యవర్గ సభ్యులకు నా శుభాకాంక్షలు. సంక్షేమం సంఘం సభ్యులు ఐకమత్యంతో ఒకతాటిపై ఉండి పనిచేసినప్పుడే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మౌలిక వసతులను కల్పనలో బ్యాంక్ కాలనీతో పాటు జీడిమెట్ల డివిజన్లోని ఇతర కాలనీలలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనాసమస్యలుమిగిలి పోయి ఉంటే పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బి.సర్వేశ్వర్ రావు, జి.జగదీశ్వర్ రావు, ఉపాధ్యక్షులు జీ.మల్లేష్, రమేష్, జనరల్ సెక్రటరీ క్రిష్ణ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రటరీ .శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, కోశాధికారి .శ్రీనివాస్, నిర్వాహకులు బసంత్, శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్.శ్రీధర్, పెంటయ్య, బాలయ్య, సురేష్, రాజేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు

## నిజాంపేట్‌లో వినాయక నిమజ్జనానికి సిద్ధం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది



**కుత్బుల్లాపూర్ –ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి నిమజ్జనం కొరకు పాపయ్య కుంట సమీపంలో పనులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందిశ్రీరాములకుంట పార్క్ లో వినాయకుల నిమజ్జనం చేసే ప్రదేశంలో పిచ్చి మొక్కలను కూడా తొలగించని మునిసిపల్ సిబ్బంది. నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్‌తో బిజెపి నాయకులు పర్యవేక్షించారు.

## కుత్బుల్లాపూర్‌లో రిచ్ హోటల్, బ్యాంకూట్ హాల్

# ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్

- జాతీయ స్థాయి వసతులతో నిర్మించారని నిర్వాహకులకు ప్రశంస

**హైదరాబాద్ ఆగష్టు 25 (నవభూమి ప్రతినిధి)–** కుత్బుల్లాపూర్‌లో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న రిచ్ హోటల్ అండ్ బ్యాంకూట్ హాల్‌ను ఘనంగా ఆవిష్కరించారు. మేడ్చల్–మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ ఈటెల రాజేందర్ రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన నిర్వహిస్తూ హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, రిచ్ హోటల్ ఆధునికత, ఆతిథ్యం, వ్యాపార సేవలు సమన్వయంతో రూపొందించబడిందని ప్రశంసించారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ హోటల్, వ్యాపార సమావేశాలు, సామాజిక వేడుకలు, ఆతిథ్య అవసరాలను సమగ్రంగా తీర్చగలదని విశ్వాసం వ్యక్తం చేశారు. నిర్వాహకులు డాక్టర్ నవీన్ రెడ్డి మరియు డాక్టర్ భాస్కర్ రెడ్డిల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రిచ్ హోటల్ అండ్ బ్యాంకూట్ హాల్‌లో అందించిన సౌకర్యాలు, చక్కని ఆంబియన్స్, అద్భుతమైన అతిథి సత్కారం ద్వారా ఈ హోటల్ కుత్బుల్లాపూర్‌లో ఆతిథ్య రంగానికి కొత్త దిశ చూపుతుందని ఆయన



పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, పరిశ్రమల ప్రముఖులు, స్థానిక వ్యాపారవేత్తలు, అతిథులు ఘనంగా హాజరయ్యారు.

ఆవిష్కరణ సందర్భంగా హోటల్ ప్రాంగణం సందడి వాతావరణంలో అలరారగా, హాజరైన అతిథులకు ప్రత్యేక ఆతిథ్యం అందించారు. స్థానిక వ్యాపార రంగంలో, పర్యాటక రంగంలో రిచ్ హోటల్ ఒక కొత్త గుర్తింపుగా నిలుస్తుందన్న ఆశలు వ్యక్తమవుతున్నాయి.

# మట్టి గణపతే మహా గణపతి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య విగ్రహాల పంపిణీ





**ఖైరతాబాద్ ఆగష్టు 25 (నవభూమి ప్రతినిధి)** మట్టి గణపతే మహా గణపతిలి మట్టి గణపతే మహా గణపతి అన్న నినాదంతో.. పర్యావరణ పరిరక్షణలో బాగంగా... లివాసవి మా ఇల్లు – స్వచ్ఛంద సేవా సంస్థ, సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేస్తున్న లిఉచిత మట్టి గణపతులు పంపిణీలి కార్యక్రమం.. ఈ రోజు ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోజిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ మరియు సబ్ – కలెక్టర్ ఉమా హారతి గారల సమక్షంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించినట్టయితే పర్యావరణాన్ని కాపాడినవారవుతారని, ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తోపాజి అనంత కిషన్ ని, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. మా ఇల్లు సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లూరి ప్రకాష్ వివరిస్తూ... గత 17 సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణ ప్రాంతంతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలకు దాహార్తిని తీర్చడానికి రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా 100 రోజులు మంజీరా నీటినీ ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు శ్రీ మ్యాడమ్ రాధాకిషన్, శ్రీ జూలకంటి బుచ్చిలింగం, శ్రీ కటుకం విజయ్, శ్రీ కొంపల్లి విద్యాసాగర్, శ్రీ అనుముల సంతోష్, శ్రీ నామా భాస్కర్, శ్రీ ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, శ్రీ ఆమేటి మహేందర్, శ్రీ కన్నయ్యగారి మనోహర్, శ్రీ మిరియాల పాండురంగం, శ్రీ రాచర్ల ప్రసాద్, శ్రీ దాచేపల్లి రవీందర్, శ్రీ డాక్టర్ రాధాకృష్ణ, శ్రీ ఆమెటి కృష్ణ, శ్రీ చంద్రిక కరుణాకర్, శ్రీ సుధాకర్, శ్రీ గంగేరి శ్రీహరి, శ్రీ బుస్సా శ్రీనివాస్, శ్రీ గాదె శివకుమార్, శ్రీ చంద్ర శేఖర్, శ్రీ గుండా సత్యనారాయణ , శ్రీ గెల్లి వెంకటేశ్వర్లు, వినాయకులను తయారు చేసిన కాశీపూర్ కు చెందిన శ్రీ రమేష్ బాబు, శ్రీ మధు తదితరులు పాల్గొన్నారు తోపాజి అనంత కిషన్, అధ్యక్షులు,పుల్లూరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి,
తోపాజి హరీష్, కోశాధికారి.

# ప్రజావాణిలో డిప్యూటి కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సురేష్ రెడ్డి

- అధికారులు లేని ప్రజావాణిపై మండిపాటు
- చాచా నెహ్రూ పార్క్ ను కబ్జాదారుల నుంచి రక్షించాలి,లేదా ఆందోళన ఉధృతం

**కుత్బుల్లాపూర్ – ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** ప్రజవాణిలో అన్ని శాఖల అధికారులు లేకపోవడం వల్ల ప్రజలకు ఏమి ఉపయోగం అని మాజీ కార్పొరేటర్ అధికారుల తీరుపై. ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు.ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం అంటే ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ఒక వేదిక, కానీ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయజేసినా సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు ఎందుకు తీసుకోకవడం లేదని అధికారులను నిలదీశారు.అధికారుల అలసత్వం వల్ల ప్రజావాణి కి విలువ లేకుండా పోతుంది అని అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కక్షసాధింపులకు దిగుతుందని దుయ్యాభట్టారు. ప్రజాప్రతినిది గా సూరారం కాలనీలో రాం లీలా మైదానం వద్ద గల చాచా నెహ్రు పార్కుకబ్జా కాకుండా చూడాలని ఇచ్చిన వినతిపత్రం పై ఇప్పటి వరకు స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి పార్కు కబ్జా కాకుండా చూడాలని సూచించారు లేకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయి అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, రాజీవ్ గృహ కల్ప అధ్యక్షులు శివాగౌడ్, విజయ్, నరేందర్ రెడ్డి, విట్టల్ రెడ్డి వివిధ కాలనీల నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వస్థలాల కబ్జా, అక్రమ నిర్మాణాలకు సంబంధించి కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.: ఆకుల సతీష్ టీమ్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)-** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి లో దాదాపు పది ప్రాంతాలో రోడ్లు పార్కులు, ప్రభుత్వ భూములు చెరువు నందు అక్రమ అనుమతులు ముఖ్యంగా బంధన్ కుంటలో విజన్ కన్స్ట్రక్షన్, శ్రీనివాస్ నగర్ కాలనీలో జానకి రామయ్య కన్స్ట్రక్షన్, సాయి లక్ష్మీ లేఔట్ లో పార్క్ నందు నిర్మాణం, రేణుక ఎల్లమ్మ కాలనీలో రోడ్ ఆక్రమించి రెండు నిర్మాణాలు, సర్వేనెంబర్ 141 యు ఎల్ సి లో నిర్మాణం, బ్లాక్ డైమండ్ కాలనీ పార్కులు, ఫ్రీడమ్ పార్క్ లో అక్రమ నిర్మాణాలు, సర్వే నెంబర్ 274లో వెల్లాల నిర్మాణం మరియు ఆకృతి కన్స్ట్రక్షన్ కి అనుకూలంగా రిపోర్టుపై మరియు నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదు చేసిన నోటీసులతోనే సరిపెడుతూ, అక్రమదారులకు చర్యలు తీసుకోకుండా నిర్మాణాలు పూర్తి కావడానికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీయడమే కాకుండా, ఒకవేళ చర్యలు తీసుకోకుంటే మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్ కి ఫిర్యాదు చేయడమే కాకుండా మరియు హైకోర్టులో కేసు వేస్తామని హెచ్చరించడం జరిగింది. వివిధ కాలనీలో ప్రజల పార్కులు సమస్యలపై కమిషనర్ని నిలదీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ఈశ్వర్ రెడ్డి, అరుణ్ రావు, కవితా రెడ్డి, తిలోక్, చంద్రశేఖర్, మరియు ఇతర కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ప్రతి ఆడపడుచుకు తులం బంగారం ఇవ్వాలి

### మల్కాజిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25:** కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ప్రజా పాలన ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి ఆడపడుచుకు తులం బంగారం కూడా ఇవ్వాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అల్వాల్ సర్కిల్లోని అల్వాల్ మండల రెవిన్యూ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక కార్పొరేటర్లు , ఎమ్మార్వో రాములు తో కలిసి పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. అల్వాల్ మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అల్వాల్ మండల పరిధిలోని 49 మంది కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు కార్పొరేటర్లు అల్వాల్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం సబితా అనిల్ కిషోర్ గౌడ్ , ఎమ్మార్వో రాములు తో కలిసి పంపిణి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మురుగేష్, డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి ఆర్ ఐ రమ్య సత్యనారాయణ నాయకులు డోలి రమేష్ శ్రీనివాస్ ఢిల్లీ పరమేష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు , యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## 42శాతం బిసి రిజర్వేషన్ అమలు జరిగే వరకు

# ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు: ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్ - ఆగష్టు 25: (నవభూమి ప్రతినిధి)** రాజ్యసభ సభ్యులు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాలు.

బిందెశ్వర్ ప్రసాద్మండ ల్వారోత్సవాలు తేదీ 7 ఆగస్టు నుండి 25 ఆగస్టు వరకు జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరుపుకొనడం విశేషమైన కార్యక్రమం. ఈరోజు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 42 శాతం బీసీలకు రిజర్వేషన్ గురించిధర్నా కార్యక్రమం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఆ కార్యక్రమంతో పాటు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి ఉత్సవాల సందర్భం పురస్కరించుకొని ఆర్ కృష్ణయ్య బీపీ మండల్ చిత్రపటానికి పూలదండలతో పూలతో సత్కరించి మండల్ గారి ఆశయాలను సాధిద్దాం అని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది. ముఖ్యంగా స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గత 70 సంవత్సరాలలో బీసీలకు అన్ని విధాల అన్యాయం జరిగింది రాజకీయ సామాజిక ఆర్థిక విద్య వైద్యం మిగతా రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్ లేనందున అన్యాయానికి గురి అవుతూనే ఉన్నారు. బీపీ మండల్ గారి 40 సిఫార్సులను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం 42% బిసి లకు రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొనడం జరిగింది అందుకుగాను తప్పకుండా ఈ స్థానిక ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి రిజర్వేషన్లు డిక్లేర్ చేసి జీవోను జారీ చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా రాష్ట్రపతి ఆమోదం తర్వాత ఎంపీ ఎమ్మెల్యేలకు కూడా 50% పైన ఉన్న బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాజకీయంగా ఆర్థికంగా న్యాయం చేయాలని పేర్కొనడం జరిగింది.భేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు తన సందేశంలో పోరాడితేనే తప్ప మనకు ఎట్టి పరిస్థితుల్లో న్యాయం జరగదని అడుక్కుంటే మనకు అధికారం రాదని అధికారమే అంతిమ లక్ష్యమని అధికారం కోసమే మనం బీసీ లందరూ కులాలు , సంఘాలు మరియు చైతన్యవంతులైన ప్రజాప్రతినిధులు, పెద్దలు, అభిమానులు ఏకమై పోరాటం చేయాలని ఉద్యమ రూపంలో ఉధృతంగా తెలంగాణ రాష్ట్రం

సాధించినట్లుమనం బీసీలకు రిజర్వేషన్ల తో పాటు ఆర్థిక సామాజిక రాజకీయ అన్ని రంగాల్లో న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర బిసి , యస్ టీ మైనార్టీ ప్రజలందరూ మద్దతు పలకాలని ముఖ్యంగా బీసీల అందరూ ఏకం కావాలని ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ యొక్క ప్రజలను కలుపుకొని బహుజన రాజ్యం అధికారం సాధించాలని పేర్కొనడం జరిగింది ప్రజలారా పేద ప్రజలారా నిరుపేదలరా ముఖ్యంగా లక్షలు ఖర్చు అవుతున్న వైద్యం,విద్య మన పిల్లలకు అందుబాటులో లేదు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వ అరకొర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందున నాణ్యమైన విద్య సాంకేతిక విద్య లాంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందుబాటులో లేవు. పేదలందుకోలేకపోతున్నారు కేవలం ధనస్వామ్యం డబ్బులున్నవాళ్లే చదువులు చదువు కోవడం ఈ రోజుల్లో ప్రతి కార్పొరేట్, విద్య, ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చులులక్షల్లో అయింది కాబట్టి తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ ప్రజలారా తప్పకుండా మీరు ముందుకు వచ్చి అన్నిటికీ సమస్యల పరిష్కారమైన మాస్టర్ కి అధికారం సాధించుట. పోరాటం చేద్దామని మీరందరూ పాల్గొని సహకరించాలని ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది అగ్రవర్ణాల వారైనా మీరు న్యాయం చేయలేదు. న్యాయం జరిగే వరకు మండల్ మండల్ గారి స్ఫూర్తితో పోరాడుదాం.

బిందెశ్వర ప్రసాద్ మండల్ గారి ఆశయాలను సాధిద్దాం బిందెశ్వర్ ప్రసాద్ అమర్ హెందేశ్వర్ ప్రసాద్ 40 సిఫార్సులను వెంటనే అమలు చేయాలి





సామాజిక ఆర్థిక న్యాయం సాధించే వరకు పోరాటం ఆగదని స్లోగన్లు చేస్తూ జయంతి ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ కృష్ణ దేరి రామచంద్ర యాదవ్ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ కృష్ణమోహన్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు

అందెల సత్యనారాయణ యాదవ్, యువ నాయకుడు కార్యదర్శి చిన్న శ్రీశైలం యాదవ్ అభిమానులు బీసీ కార్యకర్తలు పెద్దలు ధర్నాలు కూర్చున్న పెద్దలు భారీ ఎత్తున బీసీలందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఉద్యమకారులకు మరణం ఉండదు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ నాయకురాలు కీర్తి శేషులు రాధమ్మ ప్రథమవర్ధంతిఘనంగానిర్వహించారుఉద్యమకారులకు మరణము ఉండదు నల్లగొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీది పండరి గౌడ్జగదీర్ గుట్ట తెలంగాణ ఉద్యమకారుడు ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఖిల భారత రాష్ట్ర దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాతృమూర్తి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు గూడ రాధమ్మ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి మాట్లాడుతూ గూడ రాధమ్మ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమంలో తన భర్త పుల్లయ్య కీర్తిశేషులు ఉద్యమంలో చురుకుగా పనిచేసి దున్నేవానికి భూమి కావాలి దొరల పెత్తనం నడవదు వెట్టి చాకిరిచాకిరిని రద్దు చేయాలని పోరాటం నడిపి మహిళలను సమీకరించి ఉద్యమంలో పాల్గొన్న వీర వనిత గూడ రాధమ్మ అని అన్నారు గూడ గూడరాధమ్మ పుల్లయ్య దంపతులకు కి నలుగురు కొడుకులు ఒక కూతురు పెద్ద కుమారుడు గూడ అంజయ్య రెండో కుమారుడు ఉద్యమకారుడు ఓబీసీ జాతీయ



అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్ మూడో కుమారుడు గూడ లక్ష్మణ్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాలుగో కుమారుడు గూడ శ్రీనివాస్ రేషన్ డీలర్ కూతురు యాదమ్మ కుటుంబమంతా అభ్యుదయ భావాలతో సమాజానికి సేవలు అందిఇస్తున్నారు దళితసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు గారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై సంజీవరావు గారు మాట్లాడుతూ నాటి తరం పోరాటాల వల్ల నేటితరం స్వేచ్ఛగా జీవిస్తున్నారని వారి పోరాటాలను మరువలేమని అన్నారు మండల సహాయ కార్యదర్శి పడకండి సత్యం గారు మాజీ కౌన్సిలర్ వరమ్మ గారు రిటైర్డ్ టీచర్ రాజబోసు గారు ఉప సర్పంచ్ బత్తిన ఐలయ్య గారు బత్తిని రవి గారు రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ ఆర్మీ యాదగిరి గారుకాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు గడ్డమీద భరత్ కుమార్ వివిధపార్టీల నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# కుత్బుల్లాపూర్ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

# డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి విద్యార్థులు







**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** 100 రోజుల ప్రణాళికలో భాగంగా, బౌరంపేట్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు బౌరంపేట లోని డంపింగ్ యార్డ్ ను సందర్శించడం జరిగింది ,ఇంటి నుంచి సేకరించిన చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి స్వచ్ఛ ఆటో ద్వారా డంపింగ్ యార్డ్ కి పంపించడం జరుగుతుంది, అక్కడ కు వచ్చిన తడి చెత్త పొడి చెత్త ను, వేరువేరు ప్రాసెస్ ద్వారా వేరు చేస్తారు తడి చెత్తను విండో కాంపోస్ట్ ద్వారా ఎరువు గా తయారు చేస్తారు, పొడి చెత్తను రీసైకిల్ చేసి సేల్ చేస్తారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ బి .లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది మహిళా గ్రూప్ మెంబర్స్ పాల్గొన్నారు

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ని వెంటనే విడుదల చేయాలి: ఏబీవీపీ

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, మేడ్చల్ జిల్లా, చింతల్ నగర శాఖ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రివర్స్మెంట్లు రాక, స్కాలర్షిప్లు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు.గతంలో పరిపాలించిన పది సంవత్సరాలుగా ఉన్న ఫామ్ హౌస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి ఎలకబెట్టిందేమీ లేదు. ప్రస్తుతం ఉన్న ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వము అదే రీతిలో పాలన సాగించడం చాలా సిగ్గుచేటు. ప్రజా పాలన పేరుతో ప్రజలకు సేవ చేయకుండా ఢిల్లీ పెద్దలకు సద్దులు మోస్తు ఈప్రభుత్వందిగజారిపోయింది. ఈ సంవత్సర రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు 7% కేటాయించి విద్యా వ్యవస్థను అవహేళన చేయడం జరిగింది.ఇటు విడుదల చేయవలసిన 8312 కోట్ల రియంబర్స్మెంట్ బకాయిలను కూడా కనీసం విడుదల చేస్తలేదు . 1200 మంది విద్యార్థుల బలిదానం పైన ఏర్పడిన ఈ తెలంగాణ మల్లి విద్యార్థుల ఆర్తనాదాలకు కారణం అవుతుంది. చిన్న విద్యా సంస్థల నుండి యునివర్సిటీల వరకు అంతటా విద్యా వ్యవస్థను కూని చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు. ఇకనైనా




ఈ ఢిల్లీ పెద్దలకు సద్దులు మోసే ప్రభుత్వం చెల్లించకపోతే, ఎబివిపి ఎలాంటి కార్యాచరణకైన సిద్ధంగా ఉన్నది. మల్లి ఆ ఫామ్ హౌస్ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పెడుతుంది, తస్మాత్ జాగ్రత్త.." అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రియాంక,భాగ్య నగర్ మహానగర్ సభ్యురాలు లక్ష్మి,జిల్లా గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న,నగర కార్యవర్గ సభ్యురాలు జ్యోతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## ■ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్-(నవభూమి బ్యూరో )** గ్రీవెన్స్ లో ప్రజల నుండి స్వీకరించి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో ప్రజలు అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి జె.ఎల్.బి. హరిప్రియ తో కలిసి ఆమె స్వీకరించారు.ప్రజలు నుంచి వివిధ సమస్యల తో కూడిన దరఖాస్తులు వచ్చాయని, ఈ ప్రజావాణిలో ఇందిర్మ ఇందు హౌసింగ్ మున్సిపాలిటీ, పెంన్ష న్లు, రెవెన్యూ , మెడికల్, వ్యవసాయ శాఖ, వివిధ శాఖలకు సంబందించిన మొత్తం 95 దరఖాస్తులను



స్వీకరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి దరఖాస్తుపై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార ద్వారా వచ్చిన దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు, పెండింగ్లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పడు ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు జిల్లా నలుమూల నుండి వచ్చి సమస్యలతో కూడిన ఫిర్యాదులు సమర్పిస్తున్నందున, ప్రజావాణిపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారుల పై ఉందని ఆమె తెలిపారు. అలాగే తిరస్కరణకు గురైన దరఖాస్తులపై తప్పక రిమార్కులు వ్రాయాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

## ■ సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్





**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 లో వున్న స్థలం కబ్జా చేసి నిర్మించిన రెండు విల్లల అక్రమ నిర్మాణాల పై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాఅడిషనల్ కలెక్టర్ విజేయందర్ రెడ్డి కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్ -3 బ్లాక్ నెంబర్ 21,22 వెనక వున్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 233/15 ను కబ్జా చేసి సర్వే నెంబర్ - 274 లో పత్రాలతో పర్మిషన్ను తీసుకొని అక్రమ నిర్మాణలను చేపడుతున్నారు. అని అన్నారు. నిజాంపేట్లో




ప్రవేటు స్థలం పత్రాలు చూపెడుతూ ప్రభుత్వ స్థలలను కబ్జా చేయడం సర్వ సాధారణంగా మారింది అని అన్నారు. బాచుపల్లి తహసీల్దార్ ఫుల్ సింగ్కి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్ కి మున్సిపల్ కమిషనర్ షబ్బీర్ అలీ కి టౌన్ ప్లానింగ్ సరిత కి అనేక సార్లు పిర్యాదు చేయడం జరిగింది. అని అన్నారు.అటి కబ్జా దారులకు స్థానిక అధికారులే సహకరిస్తున్నారు అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అని అన్నారు. కనుక వెంటనే పై కబ్జా, అక్రమ నిర్మాణాలు తొలిగించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రెవిన్యూ, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాము అని హేచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశి.యాదయ్య, పీ.దాస్తగిరి, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ అల్వాల్ ఇందిరా గాంధీ సర్కిల్లో ఫుట్‌పాత్ రోడ్లకు ఇరువైపులు ఉన్న ఆక్రమణల తొలగింపు




**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25 :** అల్వాల్ సర్కిల్ లో ఫుట్ పాత్ ల మీద ఉన్న డబ్బాలను సోమవారం తొలగించారు. ట్రాఫిక్ మరియు జిహెచ్ఎంసి అధికారులు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ట్రాఫిక్ సిఐ శంకరయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇబ్బందుల కు అంతరాయం కలిగిస్తున్నవ్యాపారాలను తొలగించారు. గత కొంతకాలంగా ఓల్డ్ అల్వాల్ ఇందిరాగాంధీ సర్కిల్ వద్ద నాలుగు వైపులా ప్రధాన రోడ్లకు ఇరువైపులా రకరకాల బండ్లు చిరు వ్యాపారాలు రావడంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుంది. ఇది గమనించిన అధికారులు ఓల్డ్ అల్వాల్ చౌరస్తా నుండి మచ్చ బొల్లారం సెలెక్ట్ ఆఫీసు వరకు. పశ్చిమ భాగంలో ఇందిరాగాంధీ సర్కిల్ నుండి లయోలా కాలేజ్ వరకు. దక్షిణ భాగంలో ఓల్డ్ అల్వాల్ చౌరస్తా నుండి లైబ్రరీ మీదుగా అల్వాల్ మున్సిపల్ లో కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తాత్కాలిక దుకాణాలను తోపుడుబండ్లపై నిర్వహిస్తున్న చిల్లర వ్యాపారులను తొలగించి రోడ్డు క్లియర్ చేశారు

# మల్కాజిగిరి అభివృద్ధి మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 25:** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో కాలనీలో బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు . సోమవారం ఆల్వాల్ స ర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ మచ్చ బొల్లారం డివిజన్లో శ్రీ బాలాజీ ఎన్క్లేవ్ రూ. 7.5 లక్షల వ్యయంతో త్రాగు నీరు పైపు లైన్ అభివృద్ధి పనులు ప్రారంభించారు. తిరుమల ఎన్క్లేవ్,భాగ్యనగర్ కాలనీ , భూగర్భ డ్రైనేజీ పనులు రూ .8 లక్షల వ్యయంతో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ సాంబయ్యా, స్థానిక కాలనీ వాసులు,బి ఆర్ఎస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మల్కాజ్గిరి అల్వాల్ సర్కిల్లో ప్రజలకు మేలైన సౌకర్యాలు కల్పించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు . ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,జేఏసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్,అమీనుద్దీన్, యాదగిరి గౌడ్, సురేష్ భాగ్యానంద్ , ఉస్మాన్ వంశీ ముదిరాజ్ రాజశేఖర్ రెడ్డి,హేమంత్ పటేల్, శ్రీనివాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, మహేష్ ,జావేద్, స్థానిక కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, సాయి రెడ్డి, మల్లా రెడ్డి, కవిత, పుష్ప,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# టియుడబ్ల్యూజే ఐజెయుతోనే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యం

- వచ్చేనెల ఐదు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి
- జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం టి యు డబ్ల్యూ జె నిరంతరం పాటు పడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించినకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్రా చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# 2000 కిలోల వ్యర్థాల సేకరణతో....

# లోటస్ లాప్ స్కూల్స్‌లో ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ ఘనం

- పర్యావరణ పరిరక్షణలో ముందంజలో లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్

**హైదరాబాద్: - ఆగష్టు 25:(నవభూమి ప్రతినిధి)** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో " సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ 2025 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఇళ్లలోని పాత నోట్‌బుక్స్, పత్రికలు, ప్లాస్టిక్ వస్తువులు వంటి పునర్వినియోగం చేయగల వ్యర్థాలను తీసుకువచ్చి, పర్యావరణ పరిరక్షణపై తమకున్న నిబద్ధతను ప్రదర్శించారు. ఈ విద్యాసంవత్సరంలో ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 2000 కిలోల రీసైక్లింగ్ వ్యర్థాలు సేకరించబడ్డాయి. గత ఐదు సంవత్సరాలుగా ఈ పర్యావరణ స్నేహపూర్వక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఉత్సాహాన్ని నిర్వాహకులు అభినందించారు. గ్రేడ్ విద్యార్థి మాస్టర్ అబ్దుల్ రెహ్మాన్ వరుసగా మూడోసారి అత్యధికంగా 85 కిలోల వ్యర్థాలను సేకరించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసడర్ డాక్టర్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, "రీసైక్లింగ్, పునర్వినియోగం చేయడం కేవలం మంచి అలవాటు మాత్రమే కాదు, భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యత. విద్యుత్, నీటి వినియోగాన్ని తగ్గించి కాలుష్యాన్ని నివారించడానికి ఇలాంటి చర్యలు చాలా అవసరం," అని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమానికి డైరెక్టర్ శ్రీ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి సంగీ కూడా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని పెంచేందుకు స్టేషనరీ గిఫ్టులను అందజేశారు. లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ పర్యావరణ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థుల్లో వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడంలో ముందంజలో ఉందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం పచ్చని భవిష్యత్తు వైపు ఒక పెద్ద అడుగు అయింది.







